# మా చెట్టు నీడ

## అసలేం జరిగింది




పామిరెడ్డి సుధీర్‌రెడ్డి

# మా చెట్టు నీడ

## అసలేం జరిగింది

పామిరెడ్డి సుధీర్ రెడ్డి

కస్తూరి విజయం
KASTURI VIJAYAM

# Kasturi Vijayam

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in or introduced into a retrieval system, or transmitted, in any form, or by any means (electronic, mechanical, photocopying, recording or otherwise) without the prior written permission of the publisher. Any person who does any unauthorized act in relation to this publication may be liable to criminal prosecution and civil claims for damages.

## మాచెట్టునీడ అసలేం జరిగింది

**First Edition : March 2021**
**ISBN : 978-93-5445-095-2**
**Copyright © Sudheer Reddy Pamireddy.**
**Cover Design, Pictures : K.VenuMadhav.**
**Printers: Aspiration Printers.**

**Published By**
**Kasturi Vijayam,**
**3-50,Main Road,**
**Dokiparru Village -521322**
**Krishna Dist,AndhraPradesh,India**

**Copies Available**
**Kasturi Vijayam.**

**Online/E-book :** **www.kasturivijayam.com,**
**www.Amazaon.com ,**
**www.kinige.com,www.logili.com**

**Author**
**Pamireddy Sudheer Reddy,**
**Kasturi Vijayam.**
**WW2-6, Regency Condominium,**
**Jalan Pelangi, Klang, Selangor, Malaysia -41300.**

**+91 95150 54998.**
**Email : kasturiVijayam@gmail.com**

## "మా చెట్టు నీడ" లోపలికి తొంగిచూస్తే...

● నాటి చారిత్రక సమాజాన్ని, నేటి సమాజ జీవితాన్ని సమన్వయించి, వ్రాసిన ఈ గ్రంథం ఆంధ్రులు అవశ్యం పరిశీలనార్హంగా గుర్తిస్తారు. మంచి కృషి ఫలితాన్ని అందించిన పరిశోధకుడు శ్రీ పామిరెడ్డి సుధీర్ రెడ్డి ని అభినందిస్తున్నాను.

***– ఆచార్య పద్మశ్రీ డా॥ కొలకలూరి ఇనాక్, రచయిత, ఉపకులపతి.***

● చరిత్రను, మానవ పరిణామ చరిత్రను అనుసంధానం చేయడంతోపాటుగా వర్తమాన పరిస్థితులను అన్వయించటం కూడా చాలా చక్కగా చేశాడు రచయిత. ఈ చక్కటి ప్రయత్నం ఎందరికో స్ఫూర్తివంతంగా ఉండాలని కోరుకుంటూ, సుధీర్‌ని మనఃస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

***–ఎల్.కె.వి. రంగారావు (ఐ.పి.ఎస్), డి.ఐ.జి ఆఫ్ పోలీస్, విశాఖపట్నం రేంజ్.***

● తెలుగు సాహిత్యంలో ముఖ్యంగా సురవరం ప్రతాపరెడ్డి గారు తన ఆంధ్రుల సాంఘిక చరిత్రలో సాహిత్యాన్ని ఆధారంగా చేసుకొని చరిత్ర, సంస్కృతుల అధ్యయనాన్ని చేశారు. అలాంటి రచనా గ్రంథమే **'మా చెట్టు నీడ, అసలేం జరిగింది.'**

***–ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు. సెంట్రల్ యూనివర్సిటీ, హైదరాబాద్.***

● మా చెట్టు నీడ, అసలేం జరిగింది, చరిత్రను మాత్రమే చెప్పదు. పాలిటిక్స్, ఎకనామిక్స్, ఇరిగేషన్, అగ్రికల్చర్, హ్యూమన్ రిలేషన్స్, ఛేంజింగ్ సినారియోస్ ఇన్ హ్యూమన్ సొసైటీని కూడా కలిపి మాట్లాడుతుంది.

***– ఆకెళ్ళ రాఘవేంద్ర, ఈ గురుకులం ఫర్ ఐఏఎస్ సంస్థ వ్యవస్థాపకుడు, శిక్షకుడు.***

● ఆకాశమే హద్దుగా చెలరేగడం ఈ రచయితకే సాధ్యం. రచయిత కలం విశ్వమంతా సంచరించింది. ప్రపంచ యుద్ధాల నుండి పోలవరం నిర్మాణం వరకు దేన్నీ వదలకుండా మన నేతల నిర్లక్ష్యపు జాడ్యాన్ని, చారిత్రక వాస్తవాల్ని మొహమాటం లేకుండా నిర్భయంగా, నిజాయితీగా వివరించారు.

***– ఆచార్య డా॥ పామిరెడ్డి దామోదరరెడ్డి, రచయిత, అనంతపురం.***

● 18వ శతాబ్దంలో పాకనాడులో మొదలైన కథ... 21వ శతాబ్దంలో మేఘా వ్యవస్థాపకుడు పామిరెడ్డి పిచ్చిరెడ్డి, మేఘా కృష్ణారెడ్డి తదితరులు సాధించిన విజయాల వరకూ సుధీర్ రెడ్డి రచన సాగుతుంది.

***– పిఎస్‌వై విషెష్, సైకాలాజిస్ట్, జీనియస్ జిమ్ వ్యవస్థాపకుడు.***

● స్వజనం, స్వగ్రామం, స్వరాజ్యం సాధనలో పాకనాటి వంశీయుల రక్తికి ఆసక్తులను నిల్పిన దర్పణం “మా చెట్టు నీడ – అసలేం జరిగింది”.

***– ఆచార్య వంగివరపు నవీన్ కుమార్, గుడివాడ.***

● పుస్తకం మొదట్లోనే కుట్ర, ద్రోహం, హింస, పగతో కూడిన బాక్స్ ఆఫీస్ సినిమా స్క్రిప్ట్ లాంటి సత్యాలతో, రచయిత చేయి తిరిగిన కథనాన్ని మనముందు ఉంచుతాడు. ఈ పుస్తకం స్థూలంగా 17 వ శతాబ్దం చివరిలో మొదలై, 21వ శతాబ్దపు పోలవరం నిర్మాణం వరకు కూలంకుషంగా ఆంధ్రప్రదేశ్ లోని పాకనాటి ప్రాంతం యొక్క సామజిక, ఆర్థిక మరియు సాంస్కృతిక చరిత్రను తెలిపే గ్రంథం.

***– దాసు కేశవరావు, స్వతంత్ర జర్నలిస్ట్, మాజీ డిప్యూటీ ఎడిటర్ & బ్యూరో చీఫ్,***
***ది హిందు, హైదరాబాద్.***

● చరిత్రలో వక్రీకరణకు గురైన సంఘటనలెన్నింటినో మానవీయ కోణంలో వెలుగులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేయడం అనేది అసామాన్యమైన విషయం.

***– ఆచార్య సద్మేక లలిత, బెల్లంపల్లి.***

● చారిత్రిక భౌగోళిక ప్రాపంచిక వివరాల నెలవు ఈ రచన. తీరని ఆరాటం, నిబద్ధత, అనన్యమైన కృషి, అకుంఠిత దీక్ష, నిరవధిక శ్రమ, మొక్కవోని పట్టుదల సమిశ్రిత రూపం ఈ రచన. ఈ రచనలోని ప్రతి పుటలో రచయిత ఇష్టం తొంగిచూస్తూ ఉంది. రచయిత శైలి బాగుంది. పాఠకుడిని ఆకట్టుకుంటుంది. కొన్నిసార్లు కవితాత్మకంగా, కొన్నిచోట్ల నాటకీయత ఉంది.

***–ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.***

● చరిత్ర అధ్యయనం గావించినప్పుడు అనేక విషయాలలో మనకు అవగాహన ఏర్పడడమే కాకుండా, స్ఫూర్తిని కలుగజేస్తాయి.

***– అక్కినేని భవానీ ప్రసాద్, కిసాన్ సేవ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్, విజయవాడ.***

ఆచార్య కొలకలూరి ఇనాక్
ఆంధ్రాచార్యులు & సాహితీస్రష్ట

పూర్వ అధ్యక్షులు : ఆం.ప్ర. సాహిత్య అకాడమి, అమరావతి
పూర్వ ఉపాధ్యక్షులు : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి
పూర్వ అధ్యక్షులు : శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ కళాశాల, అనంతపురం
ఇమెయిల్ : కె.ఇయన్ఒబిహెచ్ యాహూ.కామ్, సెల్ : 9440243433

4-282, యస్.యస్.నగర్, మీర్‌పేట్
హైదరాబాద్ - 500 097, తెలంగాణ &
జి.యస్-3, నీకోతికా అపార్టుమెంట్స్,
గాయత్రినగర్, తిరుపతి - 517502, ఆం.ప్ర.

# మూలాల అన్వేషణ



ఏ మనిషి అయినా తన అస్తిత్వానికి అర్థం వెతుక్కొనే ముందు తన మూలాలను అన్వేషించటం ముఖ్యమని శ్రీ పామిరెడ్డి సుధీర్ రెడ్డి వ్రాసిన "మా చెట్టు నీడ, అసలేం జరిగింది" తెలియజేస్తుంది. 'మా చెట్టు నీడ' అంటే వంశ వృక్ష చ్ఛాయ. తమ పూర్వీకుల వంశ వృక్షం నీడలో సేదతీరుతున్న వ్యక్తుల వ్యక్తిత్వం గుర్తించే కృషి ఇది.

శ్రీ పామిరెడ్డి సుధీర్ రెడ్డి పాకనాటి రెడ్డి వంశజుడు. ఆంధ్రదేశం ఒకప్పుడు 'నాడులు'గా విభక్తమయి ఉండేదని, అందులో ఒకటి పాకనాడని గుర్తించిన రచయిత, పాకనాటి ప్రాశస్త్యం గుర్తించే ప్రయత్నం ఈ గ్రంథంలో నిక్షిప్తం చేశాడు. ఇది పాకనాటి రెడ్ల మూలాలు తవ్వి తీసే కృషి.

శ్రీ పామిరెడ్డి సుధీర్ రెడ్డిది పరిశోధకుడి మనస్తత్వం. ఏ చరిత్ర గ్రంథం, సామాజిక రచన, సాహిత్య సృష్టి, కవిత్వం చదివినా అందులోని పాకనాటి వంశస్థుల గతం గుర్తించడం దృక్పథంగా అలవాటు చేసుకున్నాడు రచయిత. విశేష అధ్యయన శీలి కావటం వల్ల వివిధ అంశాలు సేకరించగలిగాడు.

పాకనాటి వంశ వారసులు ఆంధ్ర దేశంలో పొందిన అభ్యున్నతిని, దేశాభ్యుదయానికి చేసిన దోహదాన్ని ఇక్కడ వివరించాడు. భూమిని పండించటం, పంటకు కావాల్సిన జల వనరులు, జాగరూకంగా విశదీకరించాడు. ఆంగ్లేయులు భారతదేశాన్ని, ఆంధ్రదేశాన్ని, పాకనాడును పరిపాలిస్తున్న క్రమంలో చేసిన పనులు, కలిగిన ఉపయోగాలు, ఏర్పడ్డ వనరులు స్పష్టం చేయగలిగాడు. వాళ్ళు వసూలు చేసిన పన్నులు, ఏర్పరిచిన లక్ష్యాలు, మానవ సంబంధాలు, జలవనరుల వృద్ధి సవివరంగా తెలిపాడు.

పోయిన మూడు వందలేళ్ళ ఆంధ్రదేశ జీవితంలో అలరారిన 'పాకనాడు' ప్రాముఖ్యం ప్రస్తావించిందీ గ్రంథం. ఏ పాశ్చాత్య పాలకులు, మేధావులు; ఏ తెలుగు ప్రముఖులు, ఉద్యోగులు చరిత్ర నిర్మాణంలో ఎంత విశేష కృషి చేశారో రచయిత వివరించాడీ గ్రంథంలో.

ఈ కాలంలో జరిగిన చాలా చారిత్రక సంఘటనలు, మానవ కోణం నుంచి దర్శించాడు. చెంచుల వంటి జన సమూహాల జీవనం, వాళ్ళను పాలకులు పీడించడం జాగ్రత్తగా గ్రంథస్థం కావించాడు. ఏ ఏ తెలుగు పాలకులు బ్రిటిష్ పాలకుల్ని ఎదిరించారో, వారితో సర్దుబాటు చేసుకున్నారో స్పష్టం చేశాడు. స్వాతంత్ర్యానంతరం నీలం సంజీవరెడ్డి, రాజశేఖర్ రెడ్డి దేశాభ్యుదయానికి చేసిన సేవ వివరించాడు. ముఖ్యంగా రాజశేఖర రెడ్డి ఏర్పరచిన జలవనరుల తీరుతెన్నులు తెలిపాడు.

పాకనాటి రెడ్డి జీవితాలలో ప్రధాన ఘట్టాలు,ముఖ్య వ్యక్తులు, వాళ్ళ కృషి, సాధించిన అభ్యుదయం సమాచారం అందినంతవరకు పరిశీలించి, క్రోడీకరించి చూపాడు. చాలా సమాచారం ఫోటోలు ఆధారంగా అందించాడు. ఎందరో వ్యక్తుల రూపాలను 'డ్రాయింగుల' రూపంలో అందజేశాడు.

పాకనాటి వంశస్థుల చరిత్రగా ఈ గ్రంథం విస్తృత ప్రయోజనకారిగా శాశ్వత కీర్తి నార్జిస్తుంది. పాకనాటి రెడ్డి కుటుంబాలకే కాదు, ఒకనాడు 'పాకనాడు' గా ఉన్న ఆంధ్ర ప్రాంత ఖ్యాతికిది మంచి ఆధార గ్రంథంగా ఉంటుంది.

పరిశోధకుడైన పామిరెడ్డి సుధీర్ రెడ్డి, బహుగ్రంథ పఠనం కావించాడు. అనేక గ్రంథస్థ సమాచారం ఆకళింపు చేసుకొన్నాడు. క్రమ పరిణామ ప్రణాళిక ఏర్పరచుకొన్నాడు. విషయ వివరణ ఒక మార్గంలో దర్శించాడు, ప్రకటించాడు. మంచి గ్రంథంగా ఇది రూపం దిద్దుకుంది. ఎక్కువ సమాచారం సంక్షిప్తంగా చెప్పడం ఈ పరిశోధకుడికి సాధ్యమయింది. వాక్య నిర్మాణంలో స్పష్టత, ఋజుత్వం, బలమైన శక్తులుగా సాధించారు. విశేష సమాచారం సేకరించి, విస్పష్టంగా ఏర్పరిచి, అందంగా చెప్పటం వల్ల, ఈ గ్రంథం చదువరుల్ని ఆకర్షిస్తుంది. ఇది మంచి కృషి. నాటి చారిత్రక సమాజాన్ని, నేటి సమాజ జీవితాన్ని సమన్వయించి, వ్రాసిన ఈ గ్రంథం ఆంధ్రులు అవశ్యం పరిశీలనార్హంగా గుర్తిస్తారు. మంచి కృషి ఫలితాన్ని అందించిన పరిశోధకుడు శ్రీ పామిరెడ్డి సుధీర్ రెడ్డి ని అభినందిస్తున్నాను.

శుభాకాంక్షలతో...

**ఆచార్య కొలకలూరి ఇనాక్**

L.K.V. RANGA RAO, IPS,
Dy. Inspector Genl. of Police,
Visakhapatnam Range,
Visakhapatnam.

Phone : 0891-2704135
0891-2754535
Cell : 9440627222
Email : digvsprange@gmail.com

# ముందుమాట



ఎందరో మహానుభావులు – అందరికీ వందనాలు. "మా చెట్టు నీడ – అసలేం జరిగింది" పుస్తకం ఆసాంతం చదివాను. సుధీర్, మా ఊరివాడు అనడంకన్నా, ఆత్మీయుడు అనడం సబబుగా ఉంటుంది. వయస్సులో చిన్నవాడు కానీ, సాహిత్యాభినివేశంలో చక్కటి అభిలాష కనపర్చిన పెద్దవాడు. మనగురించి, మన పెద్దలను గురించి, మన ఊరిగురించి రాయడం, చదవడం చాలా చాలా బావుంటుంది. ఒక్కసారిగా గతస్మృతులు మనస్సును చుట్టుముడతాయి. ఎలాంటి ఊరు, ఎలాంటి మనుషులు, ఎంత ఆప్యాయతలు, ఎన్ని జ్ఞాపకాలు, మనస్సుకు హాయిగా ఉంటుంది. ఆ నేల, ఆ నీరు, ఆ పచ్చదనం, ఆ గాలి, ఆ వాతావరణం, ఆనందంగా ఆడుకున్న రోజులు, చక్కగా చదువుకున్న రోజులు, స్నేహితులతో కలసి తిరిగిన రోజులు అన్నీ గుర్తుకొస్తున్నాయి.

**దేశమంటే మట్టి కాదోయ్ – దేశమంటే మనుషులోయ్**

అన్న గురజాడ గుర్తుకొచ్చి, ఊరిలోని పరిచయమున్న ముఖాలన్నీ కళ్ళముందు కదలాడుతున్నాయి. ప్రతి ఒక్కరినీ వారి గతములోనికి తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు సుధీర్. ఊరి గురించి రాయాలనుకోవడమే గొప్ప సత్సంకల్పం. ఊరి చరిత్రను, మానవ పరిణామ చరిత్రను అనుసంధానం చేయడంతోపాటుగా వర్తమాన పరిస్థితులను అన్వయించటం కూడా చాలా చక్కగా చేశాడు రచయిత. పుస్తకం చదివినప్పుడు ఊరితో, ఊరిలోని వాళ్ళతో చక్కని సహానుభూతి కలుగుతుంది. వంశీ "మా పసలపూడి కథలు" చదివినప్పుడు నాకు కూడా మా వూరి గురించి కూడా రాయాలని అనిపించింది. కానీ సమయలేమి వల్ల ప్రయత్నం కూడా చేయలేదు. ఆ ప్రయత్నం సుధీర్ చక్కగా నిర్వహించినదుకు అభినందిస్తున్నాను.

కొన్ని నిజాలకు ఆధారాలు ఉంటాయి. కొన్నింటికి దొరకవు. కొన్ని ఊహాగానాలు ఉంటాయి, కొన్ని అభిప్రాయాలూ ఉంటాయి, అన్నింటిని గౌరవించి చక్కగా ప్రస్తావించాడు సుధీర్.

మా ఊరు ఒక విలక్షణమైన ఊరు. పంతాలు, పట్టింపులతో అభివృద్ధిని కొంతకాలం అడ్డుకున్న ఊరు, కానీ ఆదర్శనీయంగా చదువుకున్న ఊరు. సామాజికంగా అనుసరణీయమైన ఊరు. అందరినీ ఒక కుటుంబంలా అంతర్లీనంగా మమ్మల్నందరినీ కలిపి ఉంచిన దారం మా ఊరు. బాగా చదువుకున్న వాళ్ళూ, వ్యాపారంలో బాగా రాణించి డబ్బు, గొప్ప పేరు తెచ్చుకున్నవారు, మంచి ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడినవారు, పేద, గొప్ప కలిసివున్న ఊరు మా ఊరు. హైదరాబాదులో మూడు సంవత్సరాలు అందరినీ కలిపి ఊరిలో ఒక ఇల్లు కట్టుకుని, నిర్జీవంగా మారబోతున్న ఊరికి నవజవసత్వాలు అందించాలని నేను అభ్యర్థిస్తే అందరూ ఊరిలో చక్కటి ఇల్లు, గొప్ప ఇళ్ళు కట్టుకున్న ఊరు. అభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేసి ఆదర్శ గ్రామంగా నిలబడ్డ ఊరు మా ఊరు.

ఊరి గొప్పతనం ఇంతేకాదు, సామాన్యుని నిరపేక్షమైన విహిత విధి, కర్తవ్య నిర్వహణ చేసిన ఎందరో శ్రామికులు, కర్షకులు! "ప్రభువెక్కిన పల్లకి కాదోయి, అది మోసిన బోయీలెవ్వరు? తాజ్ మహల్ నిర్మాణానికి రాళ్ళెత్తిన కూలీలెవ్వరు?" అన్న శ్రీశ్రీ కావ్య భావాన్ని నిజం చేస్తూ ఇందులో శ్రామిక జనానికి కూడా సలాం చేస్తూ గ్రామమంతా బావుండాలి, అందరూ పాడి పంటలతో అభివృద్ధి చెందాలి, నవ యువత బాగా చదివి గ్రామ భవిష్యత్తు నిర్ణేతలుగా ఎదగాలని అభిలషిస్తూ. సుధీర్ ని మనఃస్ఫూర్తిగా అభినందిస్తూ ఈ చక్కటి ప్రయత్నం ఎందరికో స్ఫూర్తివంతంగా ఉండాలని కోరుకుంటూ, ఊరి ప్రతిష్టను, గౌరవాన్ని ఇనుమడింపజేసిన ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు.

సర్వేజనా స్సుజనోభవంతు! సర్వే స్సుజనాస్సుఖినో భవంతు!

సర్వజనహితైషి

**లేళ్ళ కాళిదాసు వేంకట రంగారావు,** ఐ.పి.ఎస్.
డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు,
విశాఖపట్నం రేంజ్.



THE HINDU

INDIA'S NATIONAL NEWSPAPER SINCE

**దాసు కేశవ రావు**, స్వతంత్ర జర్నలిస్ట్.
మాజీ డిప్యూటీ ఎడిటర్ & బ్యూరో చీఫ్,
ది హిందు, హైదరాబాద్
మొబైల్: 8886277707.
Mail: dasukesavarao@gmail.com

# ముందుమాట

చరిత్ర అనేది గత సంఘటనల సమాహారం. ఇది నిస్పక్షపాతంగా ఉంటుంది. కానీ వాస్తవానికి పాలకులకు అనుకూలంగా, కాల ధర్మానికి తగ్గట్లుగా మనుషులచే వక్రీకరింపబడుతుంది. మొగల్ మరియు బ్రిటిష్ పాలకుల చరిత్ర అడుగులే దీనికి ఉదాహరణ. ఆధునిక చరిత్రలో కూడా మన నాయకులను కీర్తింపజేయడానికి చరిత్రను అడ్డగించే ప్రయత్నాలు చేస్తూ, వక్రీకరించి వ్రాస్తే నమ్మేవారుంటారనుకోవడం అమాయకత్వమే అవుతుంది. కొందరికి అదే వృత్తిగా ఉంది. ఇది దురదృష్టకరం.

ఇటీవల కాలంలో ఈ ఉల్లంఘనలను సరైన దృక్పథంతో సరిచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అలాంటి ఒక సరికొత్త ప్రయత్నమే యువ పరిశోధకుడు పామిరెడ్డి సుధీర్ రెడ్డిచే వ్రాయబడిన “మా చెట్టు నీడ – అసలేం జరిగింది”. ఈ పుస్తకం స్థూలంగా 17వ శతాబ్దం చివరిలో మొదలై, 21వ శతాబ్దపు పోలవరం నిర్మాణం వరకు కూలంకుషంగా ఆంధ్రప్రదేశ్ లోని పాకనాటి ప్రాంతం యొక్క సామాజిక, ఆర్థిక మరియు సాంస్కృతిక చరిత్రను తెలిపే గ్రంథం.

కోలిన్ మెకంజీ, థామోస్ మన్రో వంటి పాలకుల వలస వాద మాన్యువల్స్, రాతప్రతులు పరిశోధకులకు ఒక ప్రమాణంగా వున్నాయి. అయితే ఈ పుస్తక రచయిత వాటినే ఉపయోగించి తనదైన విశ్లేషణలతో పాఠకులను కట్టి పడేసాడు. మెకంజీ లేదా మన్రో, తమ స్వంత విద్యా విధానాన్ని రుద్దడానికి ఒక స్పష్టమైన అజెండాతో భారతదేశానికి వచ్చారని, స్వదేశీ సహకారుల సహకారంతో భారతదేశ వస్తు, ఆధ్యాత్మిక సంపదను ఏ విధంగా దోచుకున్నారో కళ్ళకు కట్టినట్టు చెప్పారు. మరోవైపు, ఆర్థర్ కాటన్, సి.పి బ్రౌన్ లు చేసిన పనులను మెచ్చుకున్నారు. ఎన్నో యుద్ధాలలో పాల్గొన్న మన్రో భయాన్ని, ఆర్థర్ కాటన్ కి ఉద్యోగం ఎలా వచ్చిందో చెప్పి అబ్బుర పరుస్తారు.

పుస్తకం మొదట్లోనే కుట్ర, ద్రోహం, హింస, పగతో కూడిన బాక్స్ ఆఫీస్ సినిమా స్క్రిప్ట్ లాంటి సత్యాలతో, రచయిత చేయితిరిగిన కథనాన్ని మనముందు ఉంచుతాడు. నల్లమల అడవులలో నివసించే అమాయక చెంచులు, చింతపల్లి సంస్థానమునకు చెందిన రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడి బలపరాక్రమములను ధిక్కరించినందుకు, చెంచులు భారీ మూల్యం చెల్లించు కోవడంతో ఈ పుస్తకం తెరుచుకుంటుంది. చరిత్రలో చీకటితో కూడిన సిగ్గుమాలిన అధ్యాయమిది. చెంచుల ప్రతీకారం, వితంతువుల ఘోష ఈ పుస్తకంతో కళ్ళకు కట్టినట్టు కన్పిస్తుంది.

రాజా వాసిరెడ్డి, తొమ్మిది దేవాలయాలను మాత్రమే నిర్మిస్తే, మీడియా అతిశయోక్తిదాలని నమ్ముతూనే ఉందని మరియు వాటిని ప్రచారం చేయడంలో నిమగ్నమైనది ఎలా నిమగ్నమైనది

తెలియపరుస్తాడు. ఆయన విచారం వ్యక్తం చేస్తాడు. 'ఇది చరిత్రను వక్రీకరించడం కాదా?' అని అతను ఆశ్చర్యపోతాడు.

కృష్ణా జిల్లాలోని చార్–మహల్ సంస్థానంలోని దోకిపర్రు గ్రామం, స్వాతంత్ర్య పోరాటానికి, అక్షరాస్యతాభివృద్ధికి ఏ విధంగా తోడ్పడిందని ప్రముఖంగా చెప్పబడింది. ఉపాధ్యాయుడు, దాసు శ్రీరాములు కౌతరం గ్రామం నుండి వచ్చి, దోకిపర్రు గ్రామంలో అన్ని కులాలకు విద్య అందిచడం, వీరు న్యాయవాద వృత్తికై, మచిలీపట్టణం వెళ్లిన సందర్భంలో గ్రామ ప్రజలు బంగారు పుష్పాలతో అభిషేకించి, పల్లకిలో ప్రేమతో సాగనంపారు. మహాకవి శ్రీరాములు బహుముఖ ప్రజ్ఞ కల్గి, అభినవ శ్రీనాథుడిగా కీర్తింపబడ్డాడు. తెలుగులోని దేవి భాగవతం ఈయన గొప్ప అనువాద రచన.

ఈ పుస్తకం, పాకనాటి చరిత్ర, రెడ్ల చరిత్ర, స్వాతంత్రోద్యమంతో పాటు ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల ఆర్థర్ కాటన్ కాలంనుంచి నేటి సాగునీటిపారుదల కథని ఆసక్తికరంగా చెబుతుంది. పూర్వం రోజుల్లో పెళ్లి చదివింపులను గ్రంథాలయాలకు అప్పగించడం, ఒక వితంతువు నోట్ల కట్టను చిత్తు కాగితాలుగా భావించడం చక్కగా వివరించారు. బెజవాడ రైల్వే స్టేషన్ లో రామిరెడ్డి సుబ్బారెడ్డి బంట్రోతు వేషధారణలో వెళ్లి సైమన్ కు లెటర్ అందించిన కథనం పాఠకులలో ఉత్కంఠత రేకెత్తిస్తుంది.

రచయిత, జాతీయోద్యమంలోని ప్రముఖులైన మహాత్మాగాంధీ, సి.రాజగోపాలాచారి వంటి వారి నడవడిక గుర్తులకు ఆధారభూతంగా తనదైన వ్యాఖ్యానాలు చేసారు. గాంధీ కొన్నిసార్లు నిరంకుశంగా, అసహనంగా ఎందుకున్నాడో, ఎవరితో వున్నాడో, ఎవరికి వకాల్తా పుచ్చుకున్నాడో నిక్కచ్చిగా చెప్పాడు. దేశంలో కొందరి రాతలు గాంధీని నిత్యం పారాయణ చెయ్యడానికే ఉపయోగపడ్డాయి. మిగతా వారికి రావాల్సిన పేరు రాకుండా ఎలా అడ్డుపడ్డాయో ఈ పుస్తకం చెప్పింది.

రచయిత, పాకనాడు రెడ్డి కుటుంబానికి చెందిన వ్యక్తి. సాధారణంగా ఇటువంటి పుస్తకాలు, వారి కుల సమూహానికి మాత్రమే ఆసక్తి కలిగిస్తాయి. కానీ రచయిత సుధీర్ రెడ్డి, ఈ పుస్తకాన్ని సాధారణ ప్రజల కోణంలో, సానుభూతితో రాశారు. స్వాతంత్ర్య పోరాట నేపథ్యంలో, సామాన్య కార్యకర్తల కష్టాలు, నిస్పృహలు, ఆశలు, ఆనందాలు, చివరికి వారి భోజన, వస్త్రధారణ వంటి విషయాలు కూడా రచనలో ప్రకాశింపచేసారు.

రచయితకు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల సమీక్షలో, నిష్పాక్షికత ఉన్నట్లు కన్పిస్తుంది. 1983 సం.లో ఎన్.టి.రామారావు, ఇందిరా గాంధీకి క్షమాపణ చెప్పారన్న రచయిత వ్యాఖ్య నాకు విడ్డూరంగా అనిపించింది. ఆనాడు ప్రజలు, కాంగ్రెసేతర పార్టీల సహకారం ఎన్.టి.ఆర్ వెన్నంటే వున్నారు!.

ఈ పుస్తకంలోని ఫొటోలు, స్కెచ్లతో, సాధారణ పాఠకుడికి సైతం సంస్కృతీ, చరిత్ర పట్ల ఆసక్తిని కలుగచేయడానికి, జిజ్ఞాసను రేకెత్తించడానికి చక్కని ప్రయత్నం చేసాడు.

**దాసు కేశవరావు,**

మాజీ డిప్యూటీ ఎడిటర్ & బ్యూరో చీఫ్.

మా చెట్టు నీడ, అసలేం జరిగింది.. ఓ పరిశోధన గ్రంథం. రెండున్నర శతాబ్ధాలలో జరిగిన చారిత్రిక, స్వాతంత్ర్య, సాంఘిక, రాజకీయ, ఆర్ధిక, భాష, సంస్కృతి, సంఘటనల సమాహారం. పాకనాటి వారి ఏడు తరాల జీవన వైఖరి, భారతదేశ రైతు కుటుంబాల జీవన చిత్రం. నీటి పారుదల రంగదర్శిని, తెలుగువారి ఆలోచనల పురోగమనం.

ఈ రచన మనిషిలోని మానవత్వాన్ని, సంకల్పాన్ని, కృషిని, పట్టుదలని, ఆరాటాన్ని, వికాసాన్ని, నిబద్ధతను, ప్రేరణను, దాతృత్వాన్ని వివరించే ప్రయత్నం. విశ్వ మానవ వ్యక్తిత్వం, అభ్యాసం, సామాజిక మనస్తత్వరంగాల పరిచయ సమ్మిళితం.

ఈ పుస్తక కథనం రాజకీయ బానిసత్వానికి, మధ్య తరగతి రైతు కుటుంబాల మానవత్వానికి మధ్య ఉత్కంఠ ఉద్వేగాల వైరుధ్యాలతో ముందుకు సాగుతూ.. ఉత్కృష్టమైన కృష్ణ , గోదావరి నదులతో పెనవేసుకున్న భౌగోళిక చరిత్రను, అత్యుత్తమ హైడ్రాలజీ శాస్త్ర రంగ అభివృద్ధి చిహ్నంగా మారుతున్న పోలవరం ప్రాజెక్ట్ యొక్క రెండు శతాబ్దాల చరిత్రను పాఠకుడి కళ్ళకు కడుతుంది.

సామాన్యుల కోణంలో వాస్తవాలను శోధించి రాసిన ఈ రచన “ మా చెట్టు నీడ.. అసలేం జరిగింది” గా మీ ముందుకు ...

- పామిరెడ్డి సుధీర్ రెడ్డి



Rs. 590/-

9 789354 571985

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Maa+Chettu+Needa+Asalem+Jarigindi](http://kinige.com/book/Maa+Chettu+Needa+Asalem+Jarigindi)**

* * *